

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:5(3), May 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

# ఆంధ్రప్రదేశ్‌లో జాతీయోద్యమ స్ఫూర్తి

**పత్ర సమర్పణ**
**డా॥సముద్రాల ప్రిస్కిల్ల**
సహాయ ఆచార్యులు, తెలుగుశాఖ
ప్రభుత్వ కళాశాల(A) , రాజమండ్రి.
email id : priskilla.samudrala@gmail.com
Cell : 7075091195

## ఉపోద్ఘాతం :

భారతదేశంలో స్వాతంత్ర్యోద్యమాకాంక్షతో జాతీయోద్యమాలు చాలా జరిగాయి. 1885లో (INC) ఇండియన్ నేషనల్ కాంగ్రేసు ఏర్పడ్డాక అహింసాయుత పద్ధతిలో 1885-1905 వరకు మితవాదుల ద్వారా, 1919 వరకు అతివాదుల ద్వారా సాయుధ పోరాటంతోనూ, ఆ తరువాత గాంధియుగంలో సత్యాగ్రహరూపంలో జాతీయోద్యమం సాగి 1947లో స్వాతంత్ర్యం పొందేందుకు తత్కారణమయ్యింది.


## భారత దేశంలో జాతీయోద్యమ స్ఫూర్తి :

భారత దేశంలో జాతీయోద్యమ స్ఫూర్తితో 1905 నాటికి స్వదేశీ ఉద్యమం, 1916 నాటికి హోంరూల్ లీగ్, 1917 నాటికి చంపారన్ సత్యాగ్రహం, ఖేదా సత్యాగ్రహం, 1920 నాటికి కిలాఫత్ నాన్‌కోపరేషన్ మూమెంటు, 1930 నాటికి సివిల్ డిసోబీడియంట్ మూమెంటు, 1942 నాటికి క్విట్టిండియా మూమెంట్లు జరిగాయి.

## ఆంధ్రప్రదేశ్‌లో జాతీయోద్యమ స్ఫూర్తి :

ఆంధ్రప్రదేశ్‌లో జాతీయోద్యమ స్ఫూర్తిని గమనిస్తే మితవాదయుగంలో పార్ధసారథి నాయుడు అధ్యక్షతలో ఆంధ్రప్రకాశిక అనే రాజకీయ వారపత్రిక రావడం, 1891లో తొలి తెలుగు వ్యక్తిగా పి.ఆనందాచార్యులు నాగ్‌పూర్ కాంగ్రేసు సమావేశానికి అధ్యక్షత వహించడం, న్యాపతి సుబ్బారావు INC కి కార్యదర్శిగా ఉండడం, 1902లో కొండా వెంకటప్పయ్య కృష్ణాపత్రిక స్థాపన వంటి సంఘటనలు కార్యచరణలు కనిపిస్తున్నాయి.

అతి వాదయుగంలో వందేమాతరోద్యమ కాలంలో రాజమండ్రిలో బాలభారత్ సమితి ఏర్పడ్డం జరిగింది. బిపిన్ చంద్రపాల్ వందేమాతరోద్యమాన్నీ ఆంధ్రలో ప్రచారం చేయగా చిలకమర్తి లక్ష్మీ నరసింహం "భరత ఖండంబు చక్కని పాడి ఆవు" గీతం ఆలపించారు. రాజమండ్రికళాశాల సంఘటనలో గాడిచర్ల హరిసర్వోత్తమరావు ఉద్యోగానికి అనర్హులుగా ప్రకటించారు. కాకినాడలో కొట్లాట కేసు జరిగింది. కోటప్పకొండ సంఘటనలో చిన్నపరెడ్డిని ఉరి తీశారు. హోంరూల్ ఉద్యమకాలంలో గాడిచర్ల హరిసర్వోత్తమరావు ఆంధ్రప్రాంతం నుండి కూడా ఈ ఉద్యమం నడిపించారు. 1918లో ప్రత్యేక ఆంధ్రసర్కిల్ ఏర్పాటు అయింది.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:5(3), May 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

గాంధియుగంలో సహాయనిరాకరణోద్యమ కాలంలో ఆంధ్రలో చీరాల –పేరాల ఉద్యమంలో దుర్గిరాల గోపాల కృష్ణయ్య నాయకత్వంలో రామదండు వాలంటీర్ దళాన్ని ఏర్పాటు చేసినారు. పెదనందిపాడు పన్నుల నిరాకరణోద్యమంలో పర్వతనేని వీరయ్య చౌదరి నాయకత్వంలో శాంతిసేన అనే వాలంటీర్ దళాన్ని ఏర్పాటు చేసినారు. పుల్లరి సత్యాగ్రహంలోను నిర్వహించిన కన్నెగంటి హనుమంతును ఆంగ్లేయులు 1921లో మంచాల పాడు దగ్గర కాల్చి చంపారు. ఈ సంఘటనలన్నీ జాతీయోద్యమంలో స్వాతంత్ర్యం కోసం జరిగాయి.

రంపా విప్లవంలో ఆడవి జీవనం సాగించేవారిపై అణచివేత విధానాలకు వ్యతిరేకంగా 1921–22లో అల్లూరి సీతారామరాజు గంటందొర, గాంమలుదొర లాంటి అనుచరులతో పోరాడుతూ చింతపల్లి పోలీస్‌స్టేషన్‌పై దాడి చేశాడు. 1923లో స్వరాజ్యపార్టీలో ఆంధ్ర తరువు నుండి వి.వి.రామదాసు అధ్యక్షుడిగా ఉన్నవలక్ష్మీ నారాయణ కార్యదర్శిగా పని చేశారు.

సైమన్ కమిషన్ వ్యతిరేకోద్యమానికి ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు నాయకత్వం వహించారు.

ఉప్పు సత్యాగ్రహం జరిగే సమయంలో 24 రోజులు 375కిలోమీటర్లు జరిగిన యాత్రలో "యేర్నేని సుబ్రహ్మణ్యం" పాల్గొన్న ఏకైక ఆంధ్రుడు. 1930లో తూర్పు గోదావరి జిల్లాలో చొల్లంగి సత్యాగ్రహాన్ని దువ్వూరి సుబ్బమ్మ, బులుసు సాంబమూర్తి, తెన్నేటి విశ్వనాథం ప్రారంభించారు. కొండా వెంకటప్పయ్య నాయకత్వం వహించి ఆంధ్ర సహాయ నిరాకరణోద్యమాన్ని నడిపించారు.

క్విట్ ఇండియా ఉద్యమనినాదానికి "డూ ఆర్‌డై" ని కూడా ఆంధ్ర సర్క్యులర్ (కర్నూలు సర్క్యులర్) ఏర్పాటు అయ్యింది. తెనాలి, చీరాల, బాపట్ల, గుంటూరు, భీమవరం, పాలకొల్లు, మచిలీపట్నం, ప్రాంతాల్లో హింసాత్మక సంఘటనలు జరిగాయి. ఇన్ని జాతీయోద్యమాల నేపథ్యంతో 1947లో స్వాతంత్ర్యం ప్రకటితమైనది.

**తెలుగు సాహిత్యంలో జాతీయోద్యమ ప్రభావం :**

జాతీయోద్యమ స్ఫూర్తితో బిపిన్ చంద్రపాల్ దక్షిణ భారతదేశంలో ప్రేరణాత్మక ప్రసంగాలు చేసి ప్రజలను ఉత్తేజం చేసే సమయంలో ప్రముఖ కవి చిలకమర్తి లక్ష్మీనరసింహం బ్రిటిష్ ప్రభుత్వం చేసే దురాగతాలను ఎత్తి చూపి భారతదేశం యొక్క గొప్పదనము వివరించాడు. భరతమాత పాడి ఆవు అని, భారతీయ సంపద పాడిగానూ, హిందువులను లేగలుగానూ, భారతీయుల కష్టాలు లేగదూడల ఏడ్పుగానూ, ఆంగ్లేయుల కాఠిన్యం గడుసరి గొల్లవానిగానూ, మూతులు బిగియగట్టి అంటే ఇంకా స్వాతంత్ర్య రాలేదని, భారతదేశ దుస్థితిని వివరించారు.

**ఉదా:** "భరత ఖండంబు చక్కని పాడియావు
హిందువులు లేగదూడలై ఏడ్చుచుండ
తెల్లవారను గడుసరి గొల్లవారు
పిదుకుచున్నారు మూతులు బిగియగట్టి.

గురజాడ అప్పారావు "దేశభక్తి" ఖండిక ద్వారా జాతీయ దృక్పథాన్ని, విశ్వ మానవ సౌభ్రాతృత్వాన్ని తెలియజేశాడు. దేశంపై అభిమానం మాకుంది అంటూ వొట్టి గొప్పలు చెప్పకుండా దేశం తరపున నిల్చి

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:5(3), May 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

మేలు చేయమని కోరాడు.

"దేశాభిమానం నాకు కద్దని
వొట్టిగొప్పలు చెప్పుకోకోయ్
కూడి ఏదైనాను
గట్టిమేల్ తలపెట్టవోయ్"

రాయప్రోలు సుబ్బారావు తొలిసారిగా "తెలుగు తల్లి" పదాన్ని ఉపయోగించారు. ప్రబోధం అనే ఖండికలో 1914లో ఆంధ్రులు జాతీయోద్యమంలో సమైక్యతతో పోరాడాలని

"ఏదేశమేగినా ఎందుకాలిడినా
ఏపీఠమెక్కినా ఎవ్వరెదురైనా
పొగడరా నీ తల్లి భూమి భారతిని
నిలుపరా నీ జాతి నిండు గౌరవము..."

గరిమెళ్ళ సత్యనారాయణ "మా కొద్దీ తెల్లదొరతనం" గేయంలో తెల్లవారిని నిరసిస్తూ ప్రజలను ప్రబోధిస్తూ, తెల్లవారి దురాగతాలను ఎండగడుతూ రాయడం అటు ప్రజల్లో ప్రసిద్ధి ఇటు గాంధీజీ మెప్పు కూడా పొందింది.

ఇంకా విశ్వనాథ వారి "ఆంధ్రప్రశస్తి, ఆంధ్రపౌరుషం", జాషువా 'భరతమాత' ఖండిక, కరుణ శ్రీ, జంధ్యాల పాపయ్య శాస్త్రి యొక్క 'విజయ శ్రీ' కావ్యం, కొడాలి వారి 'హంపి క్షేత్రం', వేదుల వారి 'కాంక్ష' వంటి రచనల్లో దేశభక్తి, ఆంధ్రాభిమానం, స్వాతంత్ర్యాకాంక్ష, ఆంగ్లేయుల దురాగతాలు, ఆంధ్రయొక్క గతవైభవస్ఫూర్తి త్యాగధనుల ప్రశంసలు ప్రతిఫలిస్తాయి. ఈ విధంగా ఆంధ్రప్రాంతంలోనూ, సాహిత్యంలోనూ జాతీయోద్యమ స్ఫూర్తి ప్రభావం కన్పిస్తుంది.

**ఆధారాలు :**

1. భారతదేశ జాతీయోద్యమం - దేశ విభజన, స్వాతంత్ర్య 1939-47, నవంబర్24, 2021
2. జాతీయోద్యమం : సాక్షి; జనవరి 2016
3. జాతీయోద్యమాన్ని ప్రదీప్తం చేసిన తెలుగు కవులు; 30 మే2022
4. ఆంధ్రాలో జాతీయోద్యమం; 31-1-2021; ఈనాడు
5. జాతీయోద్యమ కవిత్వం; ఎం.మహేశ్వరానాయుడు, 28-12-2021 ఈనాడు